102-199892

**102** **I**

Total No. of Questions - 16
Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

# Part - II
# TELUGU - Paper - I
**(Second Language)**

**Time : 3 Hours** **Max. Marks : 100**

---

గమనిక : ప్రశ్న పత్రము ప్రకారము సమాధానాలు వరుసక్రమంలో రాయాలి.

**I.** ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. **1×6=6**

1. జనులు నుతింపఁగా .................. నూరి నుతుండగు నీకు నర్హమే.
2. ఎన్నోయేండ్లు గతించి .................. పాషాణముల్!

**II.** క్రింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో సమాధానం రాయండి. **1×6=6**

1. తిన్నడు శివుణ్ణి తన ఊరికి రమ్మని పిలిచిన తీరును తెల్పండి.
2. వేములపల్లి శ్రీకృష్ణ ఏ విధంగా ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలపాలన్నాడు?

**III.** క్రింది ప్రశ్నలలో ఒకదానికి **20** పంక్తులలో సమాధానం రాయండి. **1×6=6**

1. యార్లగడ్డ తెలియచేసిన ఏవేని నాలుగు ముఖ్యమైన పదాలను వివరించండి.
2. స్త్రీ జనోద్ధరణకు కందుకూరివారు చేసిన కృషిని తెల్పండి.

**IV.** క్రింది ప్రశ్నలలో రెండింటికి **15** పంక్తులలో సమాధానం రాయండి. **2×4=8**

1. "అంపకం" ఆధారంగా తండ్రి, కూతుళ్ళ అనుబంధాన్ని వివరించండి.
2. "ఊతకర్ర" కథ ఆధారంగా వృద్ధాప్యంలో ఎదురయ్యే కష్టాలను వివరించండి.
3. "రేఖ" పాత్ర ఆలోచనా విధానాన్ని విశ్లేషించండి.
4. "కుంకుడాకు" కథా సారాంశాన్ని రాయండి.

V. క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2×3=6

1. పరికించి దశాననుండు పకపక నగియెన్.
2. సౌఖ్యంబెంత క్రీడించునో
3. ధీరమాతల జన్మభూమేరా
4. ఓడగట్టిన దూలంబై లంకెనుండఁజేసితి

VI. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (పద్యభాగం) 2×3=6

1. సహదేవుడెట్టివాడు?
2. పుష్పక విమాన విశేషాలేమిటి?
3. భగత్ సింగ్ ను గురించి రాయండి.
4. తిన్నడు తెలిపిన పండ్ల రకాలను పేర్కొనండి.

VII. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (గద్యభాగం) 2×3=6

1. "ప్రాడిజీల"ను గురించి వివరించండి.
2. బొడ్డుచర్ల తిమ్మన గురించి వివరించండి.
3. కందుకూరి రచనలను తెలపండి.
4. సందర్భశుద్ధి లేకపోవటం వల్ల కలిగే హాస్యం గురించి తెలపండి.

VIII. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (పాఠ్యాంశ కవులు, రచయితలు) 2×3=6

1. ధూర్జటి కవి గురించిన విశేషాలేమిటి?
2. మల్లాది సుబ్బమ్మ సామాజిక సేవను వివరించండి.
3. తిక్కన గురించి వివరించండి.
4. యస్వీ భుజంగరాయ శర్మ జీవిత విశేషాలను తెలుపండి.

IX. క్రింది వానిలో ఒకదానికి లేఖ రాయండి. 1×5=5

1. విద్యుత్ కోత సమస్యను గురించి తెలుపుతూ సంబంధిత అధికారికి లేఖ వ్రాయండి.
2. మీ ఇంటర్మీడియట్ చదువును గురించి, మీ స్నేహితులకు లేఖ రాయండి.

X. క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి, సంధిపేరు సూత్రం రాయండి. 4×3=12

1. అవనిఁబాలించు
2. మహాత్మ
3. నయనేంద్రియం
4. తారాద్రి
5. ఆత్మైక
6. రోదసియెల్ల
7. సూడిద వెట్టిన
8. లేదిచట

XI. క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి సమాసాల పేర్లు రాయండి. 4×2=8

1. ధైర్య స్థైర్యములు
2. అసత్యము
3. ముల్లోకములు
4. పుష్పవర్షము
5. ప్రకృతి రంగము
6. వేటకుక్కలు
7. మహాలింగము
8. కోదండ ధరుడు

XII. క్రింది పదాలలో ఐదింటికి పద దోషాలను సవరించి సరైన రూపాలను రాయండి. 5×1=5

1. సనివారం
2. ద్రుశ్యం
3. యెలుక
4. జంభుకం
5. బేదం
6. ఎంకమ్మ
7. ప్రబంధం
8. శబ్ధం
9. కౄారుడు
10. ఇనాయక

XIII. క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. 5×1=5

1. Health is Wealth.
2. New Delhi is the capital of India.
3. The Peacock is our National bird.
4. Mount Everest is the highest peak in the World.
5. All that glitters is not gold.

XIV. క్రింది గద్యాన్ని చదివి యిచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 1×5=5

తెలుగు భాషకు ఆంధ్రభాష, తెలుగు భాష అనే పేర్లు కూడా ఉన్నాయి. మన తెలుగు కవులు "దేశభాషలందు తెలుగు లెస్స" అని తెలుగును ప్రస్తుతించారు. తమిళ జాతీయ కవి సుబ్రహ్మణ్య భారతి మన తెలుగును "సుందర తెలుంగు" అని కొనియాడారు. క్రీ.శ. 15వ శతాబ్దపు ఇటలీ యాత్రికుడు నికోలో డి కాంటే తెలుగు భాషను "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని ప్రశంసించాడు. తెలుగు అజంత భాష. కాబట్టి నాద సౌష్ఠవం కలిగి, సంగీతానికి అనుకూలంగా ఉంటుంది. ఈ విధంగా వేనోళ్ళ ప్రస్తుతించబడిన మధురమైన

మన తెలుగు భాషను పరభాషా ప్రభావాలతో మనవారే చిన్నచూపు చూడడం చాలా దురదృష్టకర విషయం. తెలుగు భాషను రక్షించుకొని దానికి పూర్వ వైభవాన్ని తీసుకు రావడం తెలుగు వారందరి ప్రథమ కర్తవ్యం.

1. నికోలో డి కాంటే ఎవరు?
2. తెలుగు భాషకు గల ఇతర పేర్లేవి?
3. తెలుగు భాషను నికోలో డి కాంటే ఏమని కీర్తించాడు?
4. "సుందర తెలుంగు" అని తెలుగును ఎవరు ప్రశంసించారు?
5. తెలుగువారి ప్రథమ కర్తవ్యం ఏమిటి?

**XV.** క్రింది వాటిలో ఐదింటికి ఏకవాక్య/పద సమాధానం రాయండి. (పద్యభాగం నుండి) **5×1=5**

1. నంది ఎవరి వాహనం?
2. సత్కవీంద్రుని కమ్మని కలము ఎక్కడ కరిగింది?
3. పాంచాల రాజకుమార్తె ఎవరు?
4. తిన్నని గ్రామం పేరేమిటి?
5. తిక్కన ఎవరి ఆస్థాన కవి?
6. "చేయెత్తి జైకొట్టు తెలుగోడా" గేయం ఏ చిత్రంలో ఉంది?
7. స్వాహా వల్లభుడెవరు?
8. నిటాలేక్షణుడు ఎవరు?

**XVI.** క్రింది వాటిలో ఐదింటికి ఏకపద / వాక్య సమాధానం రాయండి. (గద్యభాగం నుండి) **5×1=5**

1. త్యాగరాజస్వామి ఉత్సవాలు ఎక్కడ జరుగుతాయి?
2. రాయలవారి విజయనగరం ఏ నదీ తీరాన ఉంది?
3. కామాక్షి బావగారు చదువుతున్న గ్రంథం ఏమిటి?
4. అన్నం ఎవరి వల్ల లభిస్తుంది?
5. "మాటతీరు" గ్రంథ రచయిత ఎవరు?
6. సప్త సముద్రాలను ఆపోశన పట్టింది ఎవరు?
7. "ఆంధ్ర షెల్లీ" అని ఎవరిని అంటారు?
8. కందుకూరి సతీమణి పేరేమిటి?

---



102-199892